నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 18, ఫిబ్రవరి 2026
పేజీలు:4

- వీడిన ఉత్కంఠ.. గెలిచిన ఝాన్సీరెడ్డి
- ఫలించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కృషి
- ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఎంపీ కడియం కావ్య
- కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త జోష్.. వెల్లివిరిసిన ఆనందం
- మారనున్న తొర్రూరు మున్సిపాలిటీ రూపురేఖలు



# తొర్రూరు మున్సిపల్ పీఠంపై ఎగిరిన కాంగ్రెస్ జెండా..



పాలకుర్తి/తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 17:

**తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపాలిటీలో** తొర్రూర్ మున్సిపాలిటికి ప్రత్యేకత ఉంది. సీనియర్ రాజకీయ నాయకుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఎన్ని ఎత్తులుపై ఎత్తులు వేసిన సామాజిక సేవకురాలు తొలిసారిగా రాజకీయ అరంగ్రేటం చేసిన హనుమాండ్ల ఝాన్సి రెడ్డి తన కోడలు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడిడాల యశస్వినిరెడ్డిల చేతిలో చిత్తుగా ఒడిపోయాడు.గత నాలుగు రోజులుగా సాగిన ఉత్కంఠకు తెరలేచింది. చివరకు జనహృదయ నేత హనుమాండ్ల ఝాన్సిరెడ్డి గెలిచింది. అయితె తోరూర్ మున్సిపాలిటీలో సుమారు 20 వేలకుపైగా ఓటర్లు ఉండగా, అందులో 19 వేలకుపైగా ఓట్లు పోలయ్యాయి. ప్రజలు తమ తీర్పును స్పష్టంగా వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లు-7997, బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన

మిగతా 2లో..






# డ్రా పద్ధతిలో తొర్రూరు మున్సిపల్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఫిబ్రవరి 17:

**తీవ్ర ఉద్రిక్తతల నడుమ తొలి రోజు** వాయిదా అనంతరం స్థానిక మున్సిపాలిటీ రెండో పాలకవర్గం మంగళవారం కొలువుదీరింది.డ్రా విధానంలో చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ చేజిక్కించుకుంది. అధ్యక్షులుగా రెండో వార్డ్ కౌన్సిలర్ తూనం శ్రావణ్ కుమార్,ఉపాధ్యక్షురాలిగా 14వ వార్డు కౌన్సిలర్ సోమ రజినిలు ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక పురపాలక కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి ఆర్డీవో గణేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు.మధ్యాహ్నం 12.30 గంటలకు అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగా మద్యాహ్నం 01 గంట వరకు కొనసాగి 02 గంటల్లోనే ముగిసింది. తొలుత చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల పంపకాలపై ఏకాభిప్రాయానికి రావాలని అధికారులు కోరగా చైర్మన్ మాకంటే మాకేం అంటూ ఇరుపార్టీల నాయకులు పట్టు పట్టారు. ఓ సమయంలో కాంగ్రెస్ కు చైర్మన్ పదవి, బీఆర్ఎస్ కు వైస్ చైర్మన్ పదవి తీసుకోవాలంటూ అధికార పార్టీ నాయకులు ప్రతిపాదన చేయగా దానికి ప్రతిపక్ష నాయకులు ససేమిరా అన్నారు.కాంగ్రెస్ పార్టీని వైస్ చైర్మన్ తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు హితవు

మిగతా 2లో..



# తొర్రూర్ మున్సిపల్ పీఠంపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

(మొదటి పేజీ తరువాయి)

ఓట్లు–7718 మాత్రమే. కాంగ్రెస్ పార్టీకి 279 ఓట్లు అధికంగా వచ్చాయని, ఇది కేవలం సంఖ్య కాదు... ఇది ప్రజల విశ్వాసం, ప్రజల అభిమానం, ప్రజల ఆశలు ప్రతిబింబిస్తుందని అంటున్నారు.టీపీసీసీ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఎంతో ముందు చూపుతో గెలిచే కౌన్సిల్ అభ్యర్థులకు భరోసాతో టిక్కెట్లు ఇవ్వడం జరిగిందని అందులో కొంత మంది మాత్రం అనుకూలంగా లేకపోవడంతో ఇద్దరు వార్డు సభ్యుల తేడవచ్చింది. అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్ వాళ్ళు కొన్ని ప్రలోబాలకు గురిచేయడం వల్ల బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కు రెండు స్థానాల తేడా ఉన్నప్పటికి తొర్రూర్ మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులు ఉన్నాయి. ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి మొత్తం 18 ఓట్లు ఉంటాయి. చైర్మన్ ఎన్నికకు మ్యాజిక్ ఫిగర్ 10 ఓట్లు. తాజా మున్సిపల్ ఎన్నికల ఫలితాల ప్రకారం బీఆర్ ఎస్‌కు 9 వార్డులు, కాంగ్రెస్‌కు 7 వార్డులు దక్కాయి. అయితే ఎమ్మెల్యే, ఎంపీల ఎక్స్ అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ బలం 9కి చేరింది. దీంతో రెండు పార్టీల మధ్య గట్టి పోటీ ఏర్పడింది. కొంత ఉత్కంఠతకు దారి తీసింది.అనంతరం లక్కీ డ్రా పద్దతికి ఇరువర్గాలను ఒప్పించి అధికారులు లక్కీ డ్రా తీశారు. అదష్టం కొద్ది కాంగ్రెస్‌కు అనుకూలంగా లక్కీ డ్రా రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లువిరిసింది.తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్: తూనం శ్రావణ్ (కాంగ్రెస్) వైస్ చైర్ పర్సన్ సోమా రజిని లు గెలుపొంది తొర్రూరు మున్సిపాలిటీని కైవసం చేసుకున్నారు.కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలలో నెలకొన్న ఉత్కంఠతకు తెరలేచింది. చివరకు ఝాన్సీరెడ్డి గెలిచింది. తొర్రూరు మున్సిపాలిటీ పీఠంను కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. ఏది ఏమైన కథ సుఖాంతం అయ్యింది. అనంతరం ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్య పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. వారు ఈసందర్భంగా అందరికి కతజ్ఞతలు తెలిపారు. ఎంతో కష్టపడిన పార్టీ శ్రేణులను అభినందించారు. ప్రజలు తమపై నమ్మకం పెట్టిగెలిపించినందుకు కతజ్ఞతలు తెలుతూ ప్రజలకు సేవ చేయుటకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటామని హామి ఇచ్చారు.

















# డ్రా పద్ధతిలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

పలికారు. దీంతో ఇరు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. సమయం గడుస్తుండడంతో డ్రా పద్ధతిలో ఎంపికకు ప్రిసైడింగ్ అధికారి ప్రతిపాదించారు. దానికి ఇరు పార్టీల కౌన్సిలర్లు అంగీకరించారు. దీంతో కాంగ్రెస్ నుంచి రెండవ వార్డ్ కౌన్సిలర్ తూనం శ్రావణ్ పేరును, బీఆర్ఎస్ నుంచి చకిలీల అలివేణి పేరును చైర్మన్ క్యాండిడేట్లుగా పార్టీల నాయకులు ప్రకటించి డ్రా తీసేందుకు ముందుకు వచ్చారు. ఇరువురి పేర్లు రాసి డబ్బాలో వేసి కౌన్సిలర్ల సమక్షంలో బయటకు తీయగా కాంగ్రెస్ అభ్యర్థి తూనం శ్రావణ్ పేరు వచ్చింది.దీంతో ఆయనను చైర్మన్ గా ప్రకటిస్తూ ఆర్డీవో గణేష్ నిర్ణయం తీసుకున్నారు.తదనంతరం వైస్ చైర్మన్ అభ్యర్థులుగా కాంగ్రెస్ నుంచి 14 వ వార్డు అభ్యర్థి సోమ రజిని, బీఆర్ఎస్ నుంచి 11వ వార్డు కౌన్సిలర్ కర్నె నాగరాజుల పేర్లను ఇరు పార్టీల నాయకులు ప్రతిపాదించారు. ఇరువురి పేర్లను చీటీలపై రాసి డబ్బాలో వేసి రా తీయగా కాంగ్రెస్ అభ్యర్థి సోమ రజిని పేరు వచ్చింది. దీంతో ఆమెను వైస్ చైర్మన్‌గా ఆర్డీవో ప్రకటించారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి 9 మంది కౌన్సిలర్లు గెలుపొందగా,కాంగ్రెస్ పార్టీ నుంచి 7 కౌన్సిలర్లు గెలుపొందారు. బీఆర్ఎస్ కు అత్యధిక కౌన్సిలర్లు ఉండగా,కాంగ్రెస్ వరంగల్ ఎంపీ కడియం కావ్య,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిల ఎక్స్ అఫీషియో ఓట్లను నమోదు చేసుకోగా కాంగ్రెస్ బలం 9కి పెరిగింది. దీంతో ఇరు పార్టీల బలం సమానంగా మారింది. దీంతో ఎన్నికల అధికారి డ్రా పద్ధతిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు ప్రతిపాదించగా ఇరు పార్టీల కౌన్సిలర్లు అంగీకారం తెలిపారు. దీంతో కాంగ్రెస్ నుంచి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు దక్కాయి.

# తెలంగాణ చౌరస్తాపై అక్రమ కేసులు

- తన అక్కసును వెళ్ళగక్కిన సర్పంచ్
- ప్రభుత్వ పాఠశాలలో చెట్ల నరికివేతపై వార్త కథనం
- ఆక్రోశంతో గ్రామ సర్పంచ్ తెలంగాణ చౌరస్తా పత్రికపై అక్రమ కేసు
- ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే కుట్రలు
- తెలంగాణ చౌరస్తాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఎదుర్కొంటాం
- తెలంగాణ చౌరస్తా యాజమాన్యం వెల్లడి






తెలంగాణ చౌరస్తా
పర్యావరణానికి తూట్లు పొడిచిన ప్రభుత్వ పాఠశాల
epaper.tcnewsdaily.com www.tcnewsdaily.com

**నూతనకల్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 17:**

పర్యావరణానికి హానిని తలపెట్టే విధంగా, చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలలో చెట్లను నరికివేత చేయడం జరిగింది.ప్రభుత్వ ఓ వైపు హరిత హారం అంటూ ఆకుపచ్చని తెలంగాణ చేయాలని, చెట్లను రక్షించే చర్యలు చేపడితే అందుకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలలో చెట్లను నరికివేత చేయడం పై తెలంగాణ చౌరస్తాలో.. పర్యావర ణానికి తూట్లు పొడిచిన ప్రభుత్వ పాఠ శాల అను శీర్షికతో వార్త కథనం ప్రచురితమైంది. దీంతో గ్రామ సర్పంచ్ తన అక్కసును వెళ్లగక్కారు. ప్రభుత్వ పాఠశాలలో చెట్ల నరికివేత వెనుక పాఠశాల యాజమాన్యం, ప్రధానంగా గ్రామ సర్పంచ్ పోద్బలం ఉండడంతో వార్తను ప్రధాన అంశంగా చేర్చి ప్రచురణ చేయడం జరిగింది. పక్క ఆధారాలతో కూడిన సమాచారాన్ని సేకరించి, పర్యావరణాన్ని రక్షించే విధంగా, ప్రశ్నించే గొంతుకగా తెలంగాణ చౌరస్తా దినపత్రిక తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించింది. తెలంగాణ వాటర్, లాండ్ అండ్ ట్రీస్ యాక్ట్ ప్రకారం (2002) చట్టానికి విరుద్ధంగా, అటవీ శాఖ అనుమతులు లేకుండా, ఏ అధికారిని సంప్రదించ కుండా తమ ఇష్టానుసారంగా పాఠశాల యాజమాన్యం చెట్లను నరకడం నేరంగా పరిగణిస్తారు. అలాంటిది ఒక ప్రభుత్వ పాఠశాలలో చెట్లను నరకడంపై స్పందిస్తూ తెలంగాణ చౌరస్తా పత్రిక తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ, సామాజిక బాధ్యతను చాటింది. పాఠశాల యాజమాన్యంపై, గ్రామ సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు, గ్రామ ప్రజలు కూడా కలెక్టర్‌ను కోరారు. దీంతో తెలంగాణ చౌరస్తా పత్రిక పై గ్రామ సర్పంచ్ ఆక్రోశంతో అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురిచేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన తము తమ సామాజిక బాధ్యతను నిర్వర్తిచామని, ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే కుట్రలు జరుగుతున్నాయని, ఇలాంటివి ఎన్నైనా మీము ఎదుర్కొం టామని తెలంగాణ చౌరస్తా దినపత్రిక యాజమాన్యం తెలిపింది.

## మున్సిపల్ వైస్ చైర్మన్ చిరుకు చిరు సన్మానం

- మెలిగిరి పేట సర్పంచ్ షాబుద్దీన్

**నేటి ఫోకస్‌న్యూస్, (భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి 17:**

నూతనంగా ఎన్నికైన సదాశిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవిని మిలగిరిపేట సర్పంచ్ షాబుద్దీన్ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ షాబుద్దీన్ మాట్లాడుతూ నేటి కాలంలో యువత రాజకీయాలలోకి రావడం చాలా సంతోషకరమని, మున్సిపల్ వైస్ చైర్మన్ చిరు సమాజసేవలో ముందుంటున్నారని, తన వంతు సహాయ సహకారాలు చేసే వ్యక్తి అని, సమాజ సేవలో చురుగ్గా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మధుకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పుల వెంకటేష్‌పై కాంగ్రెస్ పెట్టిన అక్రమ కేసుకు నిరసన

**కల్వకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 17:**

తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పై కాంగ్రెస్ పార్టీ పెట్టిన అక్రమ కేసులను తక్షణమే తొలగించాలని టిఆర్ఎస్ నాయకులు పాలమూరు చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్వకుర్తి పట్టణంలో జాతీయ రహదారిపై సోమవారం ప్రజాస్వామ్యయుతంగా ఆమనగల్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ తరఫున మెజారిటీ కౌన్సిలర్ సభ్యులని గెలిపించుకున్న తర్వాత అక్రమంగా ప్రజాస్వామ్యాన్ని కూనిచేసి బిఆర్ఎస్ పార్టీలోని కౌన్సిలర్ ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని చైర్మన్ పదవి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆమనగల్ మున్సిపాలిటీ లో జరిగిన నిరసనకు అధికార పార్టీ, బిజెపి పార్టీలు ఒక్కటై BRS పార్టీ నిరసన చేసిన వారిపై కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ఆ నిరసన వ్యక్తం చేస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర BRS పార్టీ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఎడమ సత్యం ఆర్య వైశ్య సంఘం నాయకులు,బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది: కీర్తి సంతోష్ రాజ్

**ఉప్పల్, (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 17:**

రామంతపూర్ డివిజన్ ఆర్టీసీ కాలనీలో అనంత శక్తి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నప్రసాద కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అనంత శక్తి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ మాట్లాడుతూ, అన్నదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని అన్నారు. ప్రతి అమా వాస్యకు నిరంతరంగా అన్నప్రసాద కార్యక్ర మం నిర్వహిస్తూ అవసరమైన వారికి సేవ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు కొండ్రాన్‌పల్లి గిరిబాబు, కమిటీ సభ్యులు డాన్ బిక్షపతి, వరకవి నాగరాజు పాల్గొన్నారు.



## నాచారంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**నాచారం, ఫిబ్రవరి 17(నేటి ఫోకస్ న్యూస్):**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకొని నాచారం డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రగొల్ల విఠల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ సీనియర్ నాయకుడు మేడల మల్లికార్జున్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సేవలు అపారమని నాయకులు కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోగుల రమణా రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, నెమలికొండ భూపాల్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, దేవులపల్లి యాదగిరి, మక్తాల శేఖర్ సంజయ్, అన్న ఖాదర్ భాయ్, బాలరాజ్, శ్రీనివాస్ ఖదీర్, రోహిత్, వాసు, మహేష్, ఈశ్వర్ కుమార్, యూసుఫ్ బై, బాబా నగర్ జబ్బర్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.